

# మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 14, జూలై 2025

4 పేజీలు




# నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం...!

**చంద్రగిరి నియోజవర్గ జనసేన పార్టీ నాయకుల సమావేశం..**

**చంద్రగిరి జనసేన పార్టీ ఇంచార్జ్ దేవర మనోహర్.**



చంద్రగిరి జూలై 13 మనం న్యూస్:చంద్రగిరి లో జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్ ఆధ్వర్యంలో ఆదివారం మండల పార్టీ నాయకులు, ముఖ్య నేతలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించడానికి, స్థానిక ఎన్నికల్లో విజయం సాధించడానికి మనందరం కలిసికట్టుగా ముందు కెళ్లాల్సిన అవసరం ఉందని జనసైనికులకు హితబోధ చేశారు.

**చురుకైన జనసైనికుల నియామకం**

గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేయడమే లక్ష్యంగా, ప్రతి గ్రామానికి ముగ్గురు చురుకైన, నిబద్ధత గల జనసైనికులను ఎంపిక చేసి కేంద్ర కార్యాలయం తరఫున నియమించడం జరిగింది. గ్రామంలోని సమస్యలు, ప్రజల అభిప్రాయాలు పార్టీకి చేరవేసే బాటలో వీరు కీలక పాత్ర పోషించాలని ఆయన పేర్కొన్నారు.

**పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి**

జనసేన పార్టీని గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలంగా తీర్చిదిద్దడం మన ముందున్న బాధ్యతని అన్నారు. ప్రతి బూత్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని, కార్యకర్తలకు శిక్షణా శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, యువతలో చైతన్యం కలిగించే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పార్టీ విధివిధానాలు గ్రామ ప్రజలకు చేరేలా ప్రచారం చేయాలని తెలిపారు.

**లోకల్ బాడీ ఎలక్షన్లపై అవగాహన**

స్థానిక సంస్థల ఎన్నికలు మన పార్టీకి ఒక పరీక్షాసమయం. ప్రతి వార్డు, మండల స్థాయిలో ఎన్నికల సంసిద్ధతపై అవగాహన కల్పించాలి. ఎన్నికలు ప్రజలకు ప్రత్యక్షంగా సేవచేసే అవకాశాన్ని ఇస్తాయి. అందువల్ల అభ్యర్థులు ప్రజల మద్దతును పొందేందుకు శక్తివంచన లేకుండా పని చేయాలి. ఓటింగ్ శాతం పెంచేందుకు డోర్ టు డోర్ క్యాంపెయిన్లు, యువతలో చైతన్యం, సోషల్ మీడియా వినియోగం పెంచాలని దిశా నిర్దేశం చేశారు.మన లక్ష్యం కేవలం ఓటు అడగడం కాదు %-% గ్రామ అభివృద్ధి, ప్రజల గళంగా నిలవడమే. ఈరోజు తీసుకున్న ప్రతి నిర్ణయం, మనం వేసే ప్రతి అడుగు ప్రజాస్వామ్యాన్ని బలపరచాలి. మన చంద్రగిరిని %-% జనసేన విజయగాథలతో నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జనసైనికులలో ఉత్సాహాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో 7 మండలాల అధ్యక్షులు,ఇంచార్జ్ లు ,నియోజక వర్గ ముఖ్య నాయకులు ,జనసైనికులు పాల్గొన్నారు.

# సింగల్ విండో ఛైర్మన్ జనార్ధన్ చౌదరికి ఘన సన్మానం





రామచంద్రాపురం,జూలై 13, మనం న్యూస్ : రామచంద్రాపురం మండల సింగల్ విండో ఛైర్మన్ గా నూతనంగా ఎన్నికైన చేకూరి జనార్ధన్ చౌదరికి అతనితో పాటు కలసి చదువుకున్న 1982 - 1983 పదో తరగతి స్నేహితులు ఆదివారం ఘన సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో జనార్ధన్ చౌదరితో పాటు మండలంలోని కట్టకింద వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి సింగిల్ విండో ఛైర్మన్ గజ పూలమాలను వేసి, దుస్సాలువులతో సన్మానించి జ్ఞాపికను అందజేసి అభినందించారు. తమ తో పాటు చదువుకున్న జనార్ధన్ చౌదరి విద్యార్థి దశనుంచే సేవాగుణం ఉన్నవారని అతను చేసిన సేవా కార్యక్రమాల్లో మంచి గుర్తింపు వచ్చి రాజకీయ రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ మండల సింగల్ విండో ఛైర్మన్ గా నియమితులు కావడం గర్వంగా ఉందన్నారు. తమ మిత్రుడు ఇంకా ఉన్నత పదవులను అధిరోహించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 1982 - 1983లో పదో తరగతి చదువుకున్న బ్యాచ్ విద్యార్థులు స్నేహితులు పాల్గొన్నారు.

**జనార్ధన్ చౌదరికి ఘన సన్మానం**

రామచంద్రాపురం మండల సింగల్ విండో ఛైర్మన్ గా నూతనంగా ఎన్నికైన చేకూరి జనార్ధన్ చౌదరికి ఆదివారం ఘన సన్మానం కార్యక్రమాన్ని 1982 - 1983 పదో తరగతి స్నేహితులు నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో జనార్ధన్ చౌదరితో పాటు మండలంలోని కట్టకింద వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి సింగిల్ విండో ఛైర్మని గజ పూలమాలవేసి, దుస్సాలువులతో సన్మానించి జ్ఞాపకలను అందించి అభినందించారు. అలాగే తమ తో పాటు చదువుకున్న జనార్ధన్ చౌదరి విద్యార్థి దశనుంచే సేవాగుణం ఉన్నవారన్నారు. అతను చేసిన సేవా కార్యక్రమాల్లో మంచి గుర్తింపు వచ్చి రాజకీయ రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ మండల సింగర్ విండో ఛైర్మన్ గా నియమితులు కావడం గర్వంగా ఉందన్నారు. తమ మిత్రుడు ఇంకా ఉన్నత పదవులను నిర్వహించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1982 - 1983 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల స్నేహితులు

# చంద్రగిరి అభివృద్ధి అంటే ఇదేనా...!

**ప్రశ్నించిన వైకాపా నాయకుడు ఎస్. మస్తాన్**






చంద్రగిరి జూలై 13 మనం న్యూస్ : చంద్రగిరి అభివృద్ధి అంటే ఇదేనా అని మాజీ చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్, వైకాపా నాయకులు ఎస్. మస్తాన్ కూటమి నాయకులను ప్రశ్నించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రగిరి అభివృద్ధి అంటే ఇదేనా టవర్ క్లాక్ కూడలి నుండి ప్రధాన రహదారి ప్రభుత్వాసుపత్రికి నిరంతరం 108 అంబు లెన్స్ మరియు రోగులు నిరంతరం తిరిగే దారి అంతేకాదు విద్యుత్ కార్యాలయం, విద్యార్థుల వసతి గృహం, శ్రీ కోదండ రామస్వామి ఆలయం, వారపు సంత అన్నింటికీ ఇదే రహదారి కావడం. ఈ రహదారిలో ద్విచక్ర వాహనాలు వెళ్లాలన్న అక్కడున్నటువంటి కాలువ మీద ఉన్న ఇనుప గ్రిల్ విరిగిపోవడం వల్ల పాదాచార్యులు మరియు ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయే సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ దారిలో వెళ్లాలంటే భయం. గత ఆరు నెలలుగా ఎంతోమంది పడిపోయిన పక్కనే ఉన్నటువంటి పట్టించుకోని పంచాయతీ అధికారులు. వారపు సంతలో లక్షల రూపాయలు రైతుల దగ్గర వసూలు చేసిన రైతుల బాధలు కానీ రోగుల అవస్థలు ఇకనైనా అర్థం చేసుకుని ఆ కాలువపై ఇనుప గ్రిల్ లను సరి చేసి పునరుద్ధరించాలని, ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులకు అభివృద్ధిలో భాగమే అని పై సమస్యని ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని విన్నవించుకున్నారు.

# టిడిపిలో గ్రూపులు లేకుండా సమిష్టిగా పనిచేయాల్సి ఉంది

**టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి.**



సత్యవేడు, జులై 13,మనం న్యూస్: సత్యవేడు నియోజకవర్గంలో ఇకపై టిడిపిలో ఎటువంటి గ్రూపులకు తావులేదని, అందరూ కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిందేనని నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ శంకర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం శ్రీసిటీ ప్రాంతాల్లో సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. అప్పయ్యపాలెంలో నియోజవర్గ టిడిపి ముఖ్య నేతలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. పార్టీ ప్రతిష్టకు నష్టం వాటిల్లేటట్టు పార్టీ శ్రేణులు వ్యవహరిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పార్టీలో అందర్నీ కలుపుకొని పోవాల్సిన కర్తవ్యం తనపై ఉందన్నారు. పార్టీలో మొదటినుంచి అంకిత భావంతో పనిచేసే సీనియర్ నాయకులకు అన్నిట్లోనూ మొదటి ప్రాధాన్యతఇవ్వడంజరుగుతుందన్నారు.రాష్ట్ర హైకమాండ్ సూచన మేరకు ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ జయప్రదం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులుపై ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు.పార్టీ పరంగా ఎవరికి ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు.పార్టీ శ్రేణుల మధ్య వస్తున్న చిన్నపాటి విభేదాలను పక్కనపెట్టాలన్నారు.నియోజకవర్గంలోని పార్టీ నేతలు,కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే హేమలత,టిడిపి మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు పరమశివం,పివిపురం బాలరాజు,సుబ్రహ్మణ్యం రాజు,మురళి( చికెన్ చిన్న), శశిమోహన్ నాయుడు,జడేరిబాబు, దయ,సురేంద్ర రెడ్డి, నాగలాపురం బాలాజీ రెడ్డి,నారాయణవనం గిరి,పిచ్చాటూరు పద్మనాభరాజు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి నామస్మరంతో మార్మోగిన బోయకొండ



చౌడేపల్లి జూలై 13 మనం న్యూస్.... చౌడేపల్లి మండలం దిగువపల్లి పంచాయతీ. ప్రముఖ శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ అమ్మవారు ఆలయానికి గతంలో ఎప్పుడూ లేనంత భక్తులు మూడు రాష్ట్రాల నుండి ఆషాడమాసం కావడంతో తమ మొక్కలు తీర్చుకున్నారు అర్చకులు వేకువజామున. అమ్మవారిని మేల్కొలిపి వివిధ అభిషేకాలు నిర్వహించి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు అనుకున్న దానికంటే ఎక్కువ అవుతుండడంతో ఉప కమిషనర్ ఏకాంబరం సూచనలతో స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా చూసుకున్నారు. ఆలయ సిబ్బంది ఉప కమిషనర్ భక్తులకు దగ్గరుండి త్రాగునీరు వైద్య సదుపాయం అందించారు. టోల్గేట్ నుండి అమ్మవారి ఆలయం వరకు ఇసుకేస్తే రాలనంత జనం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక అధికార సిబ్బంది పాల్గొన్నారు.



## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో.. మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి నాయుడు

తొట్టం బేడు జులై 13 రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న కత్తి వారి కండ్రిగ, బసవన్న గుంట గ్రామంలో ఆదివారం కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పాలన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ వి నాయుడు పాల్గొని, ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా, ప్రజలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎస్ సి వి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తల్లికి వందనం, వృధా పెన్షన్, గ్యాస్ సబ్సిడీ రుణాలు ప్రజలకు అందడంతో ప్రతి ఇంట ఆనందంతో సంతోషంగా ఉంటున్నారని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గాలి మురళి నాయుడు,టిడిపి యువ నాయకులు ఎస్ సి వి దిలీప్, ఎస్సీ వి కిరణ్, సీనియర్ నాయకులు గురు దశరథన్, మోహన్ నాయుడు, గాలి బాలాజీ నాయుడు,హరి నాయుడు, అంజూరు రఘురాం, ఢిల్లీ ప్రతాప్, సుదర్శన్ నాయుడు, నారాయణ యాదవ్, చందు, తదితర నాయకులు ఎస్సీవి అభిమానులుపాల్గొన్నారు.



## జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం

జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంరెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దుతిరుమల, జూలై 13,మనం న్యూస్:జూలై 16న శ్రీవారి ఆలయంలో ఆణివార ఆస్థానం ఘనంగా జరగనుంది.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జూలై 15న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు.ఈ కారణంగా ఈ రెండు రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా ఇతరులకు టీటీడీ రద్దు చేసింది.జూలై 14, 15వ తేదిల్లో వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించిన సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహకరించవలసినదిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది.

## కోటా మృతి సినీ రంగానికి తీరని లోటు

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి**



విలక్షణ నటుడు కోటా శ్రీనివాసరావు మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు అని ఎన్.డి. విజయ జ్యోతి అన్నారు. ఆదివారం కడపలోని డిసిసి కార్యాలయం నుండి ప్రెస్ నోట్ విడుదల చేస్తు,'కోటా వైవిధ్యభరితమైన పాత్రలతో ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్నారు. 4 దశాబ్దాల పాటు సినీ రంగానికి ఆయన చేసిన కళాసేవ, పోషించిన పాత్రలు చిరస్మరణీయం. విలన్, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి. 1999లో ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాసేవ చేశారన్నారు.

# కారు బోల్తా తృటిలో తప్పిన పెను ప్రమాదం..!

**కారులో చిక్కుకున్న వారిని కాపాడిన స్థానికులు**

**చిన్నారితో సహా ఐదు మంది తీవ్ర గాయాలు**

**క్షణాల్లో కాలిపోయిన కారు**

**ప్రమాదం జరిగి ప్రదేశానికిఆలస్యం గా వచ్చిన 108 వాహనం**

**ప్రమాదం జరిగిన స్థలం పక్కనే పెట్రోలింగ్ పోలీస్ కానరాని వైనం**




పలమనేరు, మనం న్యూస్ జూలై 13: స్థానిక బెంగళూరు చెన్నై హైవే నందు ఆదివారం ఉదయం 10 గంటలకు పలమనేర్ నుంచి కాంచీపురం వెళ్తున్న కారు బంగారుపాళ్యం ఫ్లైఓవర్ స్పీడ్ బ్రేకర్ ను తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. సుమారు పది గంటల ప్రాంతంలో పలమనేరు నుంచి విరూపాక్షపురం దగ్గరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో తమిళనాడుకు చెందిన టిఎన్. 21: బి ఎల్ 88 16 నంబరు గల మారుతి సుజుకి ఎకో వాహనం ప్రమాదానికి గురి అయింది. బంగారుపాళ్యం ఫ్లైఓవర్ నందు స్పీడ్ బ్రేకర్ ను తప్పించబోయి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తాండవ మూర్తి 65, సంపత్ కుమారి 62 వేలయుధం 44, డ్రైవర్ టీ కార్తికేయన్ 34, అశ్విని 30, చిన్నారి రక్షిత రెండు సంవత్సరాలు, ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయాల పాలయ్యారు. ప్రమాద సమయంలో అక్కడే ఉన్న మనం న్యూస్ ప్రతినిధి స్థానికుల సహాయంతో ప్రమాదంలో కారులో చిక్కుకున్న వారిని క్షణాల్లో బయటికి లాగారు. క్షతగాత్రులను తక్షణమే కారు దగ్గర నుంచి ముందుకు తీసుకెళ్లారు. అంత లోపల ఒక్కసారిగా కారు మంటలు సెల రేగడంతో కారు క్షణాల వ్యవధిలో పూర్తిగా కారు కాలిపోయింది. సంఘటన చూసిన క్షతగాత్రులు మరింత భయాందోళనకు గురై స్పృహ తప్పి పడిపోయినారు. ప్రమాదం స్థలం నుంచి 108 సమాచారం ఇచ్చిన సమయానికి రాకపోవడం

స్థానికులను మరింత కలవరపరిచింది. ప్రమాదంలో గాయపడిన రెండు సంవత్సరాల చిన్నారి ఆర్తనాగాలను చూసిన స్థానికులు మరింత చలించి పోయారు. హైవే మార్గముల వెళ్లే ప్రతి వాహనము ఆశ్చర్యానికి లోనై ప్రమాద సన్నివేశాలను చూసి దిగ్భ్రాంతి చందారు. ప్రమాద సమయంలో నిత్యం ఫ్లైఓవర్ కిందనే హైవే పెట్రోలింగ్ పోలీసులు సైతం రాకపోవడం పలువురుని ఆశ్చర్యాన్ని గురి చేసింది.

# తండ్రి ఆశయ సాధనే లక్ష్యం



రాయచోటి జులై 13మనం న్యూస్: మేము ఎన్టీఆర్ వారసులంకార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదు కార్యకర్తలే టిడిపికి పునాదులు పార్టీ కోసమే పని చేస్తాం కార్యకర్త జోలికొస్తే పాతేస్తాం పాలకొండ్రాయుడు సంస్మరణ సభలోటిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ మాజీ పాలకమండలి సభ్యుడు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబబడుగు బలహీన వర్గాల పెన్నిధి నిరుపేదల ఆశాజ్యోతి,పేదల పక్షపాతి రాయలసీమ రారాజు రాయచోటి ముద్దుబిడ్డ మాజీ ఎంపీ మరియు ఎమ్మెల్యే స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు గారి ఆశయ సాధన కోసం పనిచేస్తానని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ మాజీ పాలకమండలి సభ్యులు రాయచోటి టిడిపి సీనియర్ నాయకుడు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు తెలిపారు ఆదివారం మండల కేంద్రానికి సమీపంలోని భైరవ గుట్ట వద్ద సుండుపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకులు సుగవాసి పాలకొండ్రాయుడు గారి సంస్మరణ సభను నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుగవాసి ప్రసాద్ బాబు గారు మాట్లాడుతూ మేము ఎన్టీఆర్ వారసులం టిడిపి నాయకులు కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని పార్టీ ఆదేశానుసారం పనిచేస్తాం అలాగని పార్టీకి మోసం చేస్తే పాతేస్తామన్నారు కష్టపడి పని చేసిన ఏ కార్యకర్త జోలికి వచ్చిన మీ తరఫున నేను ముందుండి పోరాడతానని ఆయన భరోసా ఇచ్చారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గంలో టిడిపి ఓటమికి కారణమైన వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు సీఎం చంద్రబాబు నాయుడు నారా లోకేష్ గార్ల ఆదేశానుసారం టిడిపి కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేస్తే కొంతమంది కోవర్టులు రాజంపేటలో టిడిపిని ఓడించారని విమర్శించారు టిడిపిలో ఉంటూ పదవులు అనుభవిస్తూ టిడిపిని మోసం చేసిన వారికి పుట్టగతులు ఉండవన్నారు అలాంటి వారికి అధిష్టానం తగిన గుణపాఠం చెబుతుందన్నారు వర్గాల పేరిట టిడిపి కార్యకర్తలకు ద్రోహం చేస్తే బండకేసి కొడతామన్నారు టిడిపి కార్యకర్తలపై చెయ్యి వేస్తే మీ తాతల దగ్గరికి పంపిస్తామన్నారు రాయచోటిలో రాజంపేటలో కార్యకర్తలకు అండగా నిలబడతామన్నారు రెండు నియోజకవర్గాల్లో కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు తన తండ్రి ఏ ఆశయంతో పనిచేశారో అందరికీ తెలుసు కానీ ఆయన చివరి రోజుల్లో సుగవాసి కుటుంబానికి కొంతమంది తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు 84 సంవత్సరాల వయసులో కూడా రాయచోటిలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించారన్నారు తన తండ్రి ఏ బాటలో నడిచారో అదే బాటలో నడుస్తానని పేద ప్రజలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు వేలాదిమంది సంస్మరణ సభకు తరలిరావడం సంతోషదాయకం అన్నారు మా తండ్రి మాకిచ్చిన వారసత్వం మీ అందరి అభిమానం అన్నారు మా తండ్రికి అండగా నిలిచిన సుండుపల్లి మండల ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు.

# శ్రీనివాసులు రాయుడు హత్య దిగ్భ్రాంతికరం: అంజూరు తారక శ్రీనివాసులు




శ్రీకాళహస్తి( ప్రతినిధి) జూలై 13 మనం న్యూస్శ్రీకాళహస్తి మండలం బోక్కసం పాలెం గ్రామం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడుమరణించినారు పార్థివ దేహానికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించిన.వారి కుటుంబ సభ్యున్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలియచేసారు. ఈ సందర్భంగా మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి మండలం బోక్కసం పాలెం గ్రామం గ్రామానికి చెందిన శ్రీనివాసులు అలియాస్ రాయుడు 21 సంవత్సరాల యువకుడు హత్యకి గురి కావడం శ్రీకాళహస్తి ప్రాంతంలో సంచలమైనది అయితే హత్య కారణాలు వాటి యొక్క పూర్వము ప్రస్తుతము ఏ విధంగా జరిగి ఉండేది వ్యవహారాలు అన్నీ కూడా చట్టం తన పనిగా చూసుకుంటుంది చట్టం ద్వారా అన్ని విషయాలు బయటకు వస్తుంది హత్య చేయడం అంటే ఏడు జన్మల కర్మ వెంటాడుతూ అని తెలియజేశారు. అటువంటి కర్మకు ఎవరు బాధ్యులు ఆ బాధ్యులని భగవంతుడు శిక్షిస్తాడు అని కోరుకుంటున్నాం. ఇటువంటి హత్య రాజకీయాలు ఈ ప్రాంతంలో ఎప్పుడు లేదు ఈ ప్రాంతం రావడం చాలా బాధాకరమని అని తెలియజేస్తున్నాను. వారి యొక్క పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అదేవిధంగా ఆ కుటుంబం శ్రీనివాసులకి అమ్మగారు లేదు తల్లి లేని బిడ్డ అమ్మమ్మ బిడ్డలను కంటికి రెప్పలాగా సకి అమ్మమ్మ కళ్ళ ముందరే మనవడు హత్యకు గురి కావడం చూసి అ పెద్దమ్మ తల్లడిపోతోంది ఆ పెద్దమ్మకు భగవంతుడు మనో ధైర్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను. శ్రీనివాసులు సోదరి బాధ చాలా బాధాకరంగా ఉంది వాళ్ళ అన్న చనిపోవడం చూసి. రాజకీయం అంటే రాజకీయాలు ఇంత దిగజారి పోతాయా రాబోయే యువత కూడా రాజకీయ రావాలి అంటే భయపడి స్థితికి వస్తుంది. రాజకీయం అంటేనే ఒక సేవా భావం కలిగి ఉండాలి. సేవతోనే రాజకీయం సాధించవచ్చు అనేది గతంలో రాజకీయ నాయకుల దగ్గర చూసి నేర్చుకుని మేము రాజకీయాలకు వచ్చాం. ప్రస్తుతం రాజకీయం చూస్తూ ఉంటే ఈ రాజకీయాలులో ఎందుకు ఉన్నామా అని బాధ కలుగుతుంది. అయినప్పటికీ కూడా ఈ శ్రీనివాసులు రాయుడు యొక్క హత్య వెనుక ఎవరు ఉన్నారు హత్య జెరిపింది ఎవరు వాటి అన్నిటి మీద సమగ్రమైన విచారణ ఈ రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కూడా ముందుకు రవళి. పవన్ కళ్యాణ్ ఆదేశించాలా లేకపోతే ఇటువంటి పరిస్థితి పునరావతం అయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. అసలు వీటి ఉద్దేశం ఏమిటి ఏ ఉద్దేశాలతో ఈ హత్యలుకాడలు జరుగుతుంది. అని దానిమీద ఈ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కాని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాని విచారణ జరిపి అని తెలియజేశారు.శ్రీనివాస రాయుడు బాడీ మీద జనసేన పచ్చబొట్టు వేసుకున్నాడు. అంటే జనసేన పార్టీ కీలకమైన కార్యకర్త ఈ విధంగా హత్యకు గురి కావడం వెనక పూర్తి స్థాయిలో దర్యాప్తు జర్పించాల్సిందిగా బాధ్యత పవన్ కళ్యాణ్ తీసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాం. వెంటనే సమగ్ర విచారణ జరిపి ఆ కుటుంబాన్ని కూడా ఆదుకోవాల్సిందిగా మీడియా ద్వారా పవన్ కళ్యాణ్ ని కోరుకుంటున్నానని తెలియజేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకి మరొకసారి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు దండి రాఘవయ్య,ఉత్తరాది శరవణ కుమార్, సాధన మున్నా రాయల్,జయశ్యామ్ రాయల్, సూర సురేష్ రాయల్, పెరుమాళ్ చౌదరి, బుగ్గ హరి రాయల్, మరియు మైనార్టీ నాయకులు పఠాన్ ఫరీద్, గోరా, ఫజల్, రామచంద్రా రెడ్డి, తదితరులు సంతాపం తెలియజేశారు.


# సనాతన ధర్మమే.... ముక్తి మార్గం ..!

**మంత్రరాజ పిఠాధిపతి సింహయాజ స్వామి**

**భక్తులు కోరిన కోర్కెలను తీర్చే కొంగు బంగారంగా కొల్లాపురమ్మ సన్నిధి**

**కొల్లాపురమ్మ... గిరి ప్రదక్షణలతో నడియాడిన ప్రాంతమంటూ క్షేత్ర మహిమలను వెల్లడించిన బ్రాహ్మండ పురాణం**

**దైవాంశ సంభూతుడైన వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి సేవలను కొనియాడిన పిఠాదిపతులు**



చిన్నగొట్టిగల్లు జూలై 13 మనం న్యూస్ సనాతన ధర్మమే ముక్తి మార్గమని మంత్ర రాజ పీఠాధిపతి సింహయాజి స్వామి భక్తులకు వెల్లడించారు. దేవాలయ యువ చైతన్య మహా పాదయాత్రలో భాగంగా పీఠాధిపతులందరూ తలకోన నుండి చేపట్టిన పాదయాత్ర , ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలం రంగన్నగారిగడ్డ పంచాయతీలో వెలసిన కొల్లాపురమ్మ ఆలయాన్ని దర్శించారు. ఆలయ నిర్మాణికులు వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి, పీఠాధిపతులకు ఘన స్వాగతం పలికి మెరుగైన సేవలను అందించారు. ఈ సందర్భంగా మంత్రరాజ పీఠాధిపతి సింహయాజ స్వామి మాట్లాడుతూ శేషాచలం ఏడుకొండలవాడైన శ్రీవారు, తనపై ఉన్న భక్తిని పరీక్షించడానికి అమ్మవారికి కనబడకుండా శేషునికి స్థావరమైన పుట్టలలో దాగి ఉండడం, పతిభక్తిని ప్రదర్శించిన అమ్మవారు 320 కిలోమీటర్లు దూరం గిరి ప్రదక్షిణలతో స్వామి వారిని వేడుకుంటూ తిరుమల గిరులను చుట్టారని వెల్లడించారు. గిరి ప్రదక్షణలతో చుట్టిన అమ్మవారు ఆలయ సన్నిధిలో నడిచిన ఆనవాళ్లు కలిగిన మహిమలు బ్రాహ్మండ పురాణంలో వివరించి ఉందని వెల్లడించారు. ఎన్నో మహిమలతో నిండిన కొల్లాపరమ్మ ఆలయ క్షేత్రాన్ని దర్శించిన భక్తులకు కోరిన కోర్కెలను తీర్చే కొంగుబంగారం అన్నారు. అమ్మవారి ఆశీస్సులుతో ఆలయ ప్రాంగణంలో ఎన్నో సేవా కార్యక్రమాలును చేపట్టిన వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి సాక్షాత్తు దైవాంశ సంభూతుడని కొనియాడారు. వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో వలసారెడ్డి శివప్రసాద్ రెడ్డి, వంకీ పెంచలయ్య, మంజునాథ్, శేఖర్ రెడ్డి, బైద్యనాథ్ గోస్వామి,హరీష్ బాబు, త్రిపాఠీ, చంద్రశేఖర్ ,రోహిత్ పాండే,బాలాజీ స్వామి, డాక్టర్ గణేష్, వినోద్ శ్రీ, ధనంజయ్, శ్రీనివాస్ రాజ్, రాధే సాయి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఆర్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షుల రేసులో.. యువనేత..



**అధిష్టానం పరిశీలనలో పైనేని మురళి**

**ఏకగ్రీవం కోసం సమాలోచనలు చేస్తున్న అధిష్టానం..!**

ఎస్ఆర్ పురం జూలై 13 మనం న్యూస్...ఎస్ఆర్ పురం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష రేసులో పైనేని మురళి ముందున్నట్లు గత నాలుగు నెలల పనితీరును బట్టి తెలుస్తుంది..ఈ క్రమంలో ఇప్పటికే అధిష్టానానికి పైనేని మురళి పేరు వెళ్లినట్లు పార్టీ వర్గాలు భావిస్తోంది..మండల అధ్యక్ష పదవికి పలువురు సీనియర్లు సిటిజన్ ముందుకు వస్తున్న తరుణంలో అధిష్టానం అధిష్టానం మాత్రం యువనేతకి పార్టీ పగ్గాలు ఇచ్చి..రానున్న ఎన్నికల్లో లోకేష్ బాబుకు చేయూతనిస్తే బాగుంటుందని సమాలోచనలు చేస్తుంది..పలు గ్రూపులుగా ఉన్న సీనియర్లలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు పార్టీలో సంకేతాలు ఇవ్వడం జరిగింది. సీనియర్లకు పార్టీ అధ్యక్ష పదవి కట్టబెడితే, మరో వర్గం పార్టీకి దూరమయ్యే అవకాశం ఉంటుందని అధిష్టానం భావిస్తోంది.అదే యువ నాయకుడును నియమిస్తే..పార్టీకి ఎంత మేరకు ఉపయోగపడతారనే.. సందేహం..అటు ఎమ్మెల్యే...ఇతర సీనియర్ నేతలతో పాటు కార్యకర్తలు కూడా మచ్చలేని యువ నేతపైనే మొగ్గు చూపే అవకాశాలు ఉందని తెలుస్తోంది.మండలంలో సీనియర్ నేతలతో పాటు, ప్రతి వర్గం నుంచి యువ నేత, గతంలో నియోజకవర్గ ఐ టి డి పి అధ్యక్షులుగా వ్యవహరించారు..పార్టీలో క్రియాశీలకంగా యువత కోసం పనిచేశారు.ఇలాంటి తరుణంలో పార్టీ అధ్యక్షుడిగా యువ నేత అయిన పైనేని మురళి కి అవకాశం ఇస్తే..పార్టీ ఏక తాటిపైకి రావడమే కాకుండా..వర్గ పోరు తప్పుతోందని ఎమ్మెల్యేతో పాటు, పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు గుసగుసలు వినబడుతోంది. తాటిపైకి రావడమే కాకుండా..వర్గ పోరు తప్పుతోందని ఎమ్మెల్యేతో పాటు,, పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు గుసగుసలు వినబడుతోంది.

## రాయుడు మృతిపై జ్యుడిషియల్ విచారణ జరపాలి

**జనమాల గురవయ్య**



శ్రీకాళహస్తి (ప్రతినిధి )జూలై 13 మనం న్యూస్: జనసేన నేతల చేతిలో హత్యకు గురైన వినుత కోట కారు మాజీ డ్రైవరు సీహెచ్ శ్రీనివాసులు అలియాస్ రాయుడు ఘటనపై జ్యుడిషియల్ విచారణ జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి జనమాల గురవయ్య డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాయుడు హత్యకు బలమైన రాజకీయ కారణాలు ఉండొచ్చని గురవయ్య అభిప్రాయపడ్డారు. 2019నుంచి తమ వద్ద ఎంతో నమ్మకంగా ఉన్న రాయుడును జనసేన నేతలు ఎందుకు హత్య చేశారో శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రాయుడు హత్యకు వ్యక్తిగత కారణాలా.. లేక రాజకీయ కారణాలో విచారణ అధికారులు తేల్చాలన్నారు. ఈ హత్య వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని గురవయ్య డిమాండు చేశారు. అదేవిధంగా రాయుడు కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. రాజకీయ నేతల వద్ద పని చేసే పేదవారికి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందని జనమాల గురవయ్య కోరుకున్నారు.

## మదనపల్లెలో దిగ్విజయంగా సాగుతున్న

**సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.. ఎమ్మెల్యే షాజహాన్ కు జన నీరాజనం**



మదనపల్లె,జూలై 13,మనం న్యూస్: ఆదివారం మదనపల్లి పట్టణం పదో వార్డ్, నిమ్మనపల్లి రోడ్డు, బసినికొండ లలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పథకాలు మరియు చేసిన అభివృద్ధి కరపత్రాలను అందజేసిన మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషా... సమస్యలను సావధానంగా వింటూ వాటి పరిష్కారానికి అధికారులతో సమన్వయం చేస్తున్న వైనం...

## ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కె. గిరిబాబు



ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తిరుపతికి చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కాళహస్తి గిరిబాబు( మనం) రెండో సారి ఎన్నికయ్యారు ఆదివారం విజయవాడలోని ఏపీడబ్ల్యూజే కార్యాలయంలో జరిగిన సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం లో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు కాళహస్తి గిరిబాబు ఉపాధ్యక్షులుగా చిత్తూరు చెందిన ఎస్ శివకుమార్ (ఆంధ్ర జ్యోతి ) సంయుక్త కార్యదర్శిగా ఎన్నుకున్నారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు తిరుపతి జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు కే రాధాకృష్ణ కార్యదర్శి ఆర్ లావణ్య కుమార్ లు....అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు...

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూలై 14 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.


## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇచ్చినందుకు కృతజ్ఞతలు



చంద్రగిరి జులై 13 మనం న్యూస్:చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పదవులు ఇచ్చినందుకు ఆ పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఇన్ చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని కలసి నేతలు కృతజ్ఞతలు తెలిపారు.తమపై ఎంతో నమ్మకంతో జిల్లా పార్టీకి అనుబందమైన విభాగాల్లో కీలక పదవులు అప్పగించినందుకు బాధ్యతగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. పల్లెల్లో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ప్రతి గ్రామంలో ప్రజా సమస్యలపై పోరాడుతామని, 2029 ఎన్నికల్లో మరోసారి జగనన్న ముఖ్యమంత్రిని చేసుకునేంత వరకు విశ్రాంతి లేకుండా ఉధ్యమిస్తామన్నారు. జిల్లా పార్టీ అనుబంద విభాగాల్లో పదవులు పొందిన నేతలకు అభినందనలు తెలిపిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేఖ విధానాలపై చట్ట ఉల్లంఘనలకు పాల్పడకుండా ఎలా పోరాటం చేయాలన్న అంశాలపై దిశా నిర్ధేశం చేశారు.చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,హర్షిత్ రెడ్డి లను కలిసిన వారిలో చంద్రగిరి యంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి,బోస్ రెడ్డి,బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోటీశ్వర్ రెడ్డి, ఒంటి శివశంకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## సీమంతం వేడుకల్లో పాల్గొన్న పూతలపట్టు

**ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్**



పూతలపట్టు జూలై 13( మనం న్యూస్): పూతలపట్టు నియోజకవర్గం పూతలపట్టు మండలం లక్ష్మయ్య ఊరుకు చెందిన హరీష్ సతీమణి శ్వేతాకు బాలాజీ కళ్యాణ మండపంలో సీమంత కార్యక్రమం నిర్వహించారు. యాదమరి మండలం మండల బీసీ సెల్ అధ్యక్షులు కోడలు యమున సీమంతవేడుకలు స్వగ్రామంలో నిర్వహించారు ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మురళీమోహన్ పాల్గొని యమునాను. శ్వేతాను ఆశీర్వదించాడు ఈ కార్యక్రమంలో పూతలపట్టు. యాదమరి మండల కన్వీనర్లు దొరబాబు చౌదరి. మొరార్జీ యాదవ్. మాజీ కన్వీనర్ చంద్రమౌళి చిత్తూరు పార్లమెంట్ అధికార ప్రతినిధిగంగారపు గోపి. జనసేన నాయకుడు కుమార్ మధు కుమార్ నాయుడు. దేవేందర్ రెడ్డి. జగన్నాథం. రామ్మూర్తి నాయుడు. నాదముని. అమర్నాథ్ నాయుడు



## అమ్మవారి సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణమోహన్

తిరుచానూరు, జూలై 13 (మనం న్యూస్) తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి బి. కృష్ణమోహన్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద ఆలయ సూపరింటెండెంట్ ప్రసాద్, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మన్నూరు ప్రాథమిక అరోగ్య కేంద్రం ఆసుపత్రిని పర్యవేక్షించిన యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట జులై 13 మనం న్యూస్: రాజంపేట ఆదివారం ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం రాజంపేట పట్టణం స్థానిక మన్నూరు పట్టణ ప్రాథమిక అరోగ్య కేంద్రం ఆసుపత్రిని పర్యవేక్షించిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఈ సందర్భంగా జనసేన నాయకులు కొండేటి రవికుమార్ మరియు పివిఆర్ కుమార్ లు ఆసుపత్రిలో రోగులకు పడక మంచాలు పరుపులు ఏర్పాటు చేయగా నేడు యల్లటూరు శ్రీనివాస రాజు గారి ఆద్వర్యంలో ఆసుపత్రి సబ్బందికి అందించారుఆసుపత్రికి వచ్చే పేదలకు మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించిన యల్లటూరు శ్రీనివాస రాజు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు గుగ్గిళ్ల చంద్రమౌళి టిడిపినాయకులు,బాలాజి టిడిపి పెడకాల సుధాకర్ రాయల్ వినోద్ వర్మ గాజుల కుళాయప్ప పత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏడాది సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పీస్ మునిరత్నం



కుప్పం జూలై 13 మనంన్యూస్: కుప్పం మండలం సంబంధించి కంగుంది లో 145 బూత్ లో ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాము భవిష్యత్తులో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపైఅభివృద్ధి పనులపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కంగుంది సర్పంచ్ సంపూర్ణ ధన శేఖర్, వైస్ సర్పంచ్ వసంత తిరుపతి, యూనిట్ ఇంచార్జి దివాకర్, పద్మనాభం ,బాబు, శ్రీనివాసులు,సుబ్రహ్మణ్యం, మోహన్ తదితరులు పాల్గొన్నారు

## కంగుంది క్లస్టర్ ఇంచార్జ్. హైదర్ అలీ అమ్మగారికి నివాళులు అర్పించిన కార్యక్రమం ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ ముని రత్నం



కుప్పం జూలై 13మనంన్యూస్: కుప్పం మండలం మిట్టపల్లి లో కంగుంది క్లస్టర్ ఇంచార్జ్ హైదర్ అలీ గారి అమ్మ గారు అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి మరణం చాలా బాధాకరం వారి పార్థివ దేహానికి నివాళులర్పించి సంతాపం తెలియజేసి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపిన ఏపీఎస్ఆర్ టి సి వైస్ చైర్మన్ ఇంచార్జ్ పి ఎస్ మునిరత్నం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో వధువులనుఆశీర్వదించినఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్



పూతలపట్టు జూలై 13( మనం న్యూస్): పూతలపట్టు మండలంలోని గొడుగు చింత గ్రామంలో టిడిపి కార్యకర్త మంజునాథ్ నిశ్చితార్థానికి. ఈసీ పల్లె మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఇంద్రసేన నాయుడు కుమారుడు డెన్నీ చౌదరి నిశ్చితార్థం వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళి మోహన్ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అమాస్య రాజశేఖర్ రెడ్డి. పూతలపట్టు మండల కన్వీనర్ దొరబాబు చౌదరి. మాజీ కన్వీనర్ చంద్రమౌళి. చిత్తూరు పార్లమెంటు అధికారి ప్రతినిధి గంగారపు గోపి. బంగారుపాళ్యం మార్కెట్ చైర్మన్ భాస్కర్నాయుడు. బాలకృష్ణ నాయుడు. రవి నాయుడు. గొడుగు చింత దాము. గుణశేఖర్. ప్రతాప్ నరసింహానాయుడు తదితరులు పాల్గొన్నారు

# ఆగస్టులో జూనియర్స్ సిపిఎల్ వన్ ప్రారంభం

**12 నుంచి 16 లోపు క్రీడాకారులకు అవకాశం**

**6 టీములతో ఐపిఎల్ తరహాలోనే ప్రత్యక్ష ప్రసారం**

**ఎన్నడు లేని విధంగా క్రికెట్ లో జిల్లా జట్లు ముందడుగు**

**డబుల్ సెంచరీలు, సెంచరీలతో కదం తొక్కుతున్న బ్యాటర్లు**

**ఉత్తమ బౌలింగ్ తో 5 వికెట్లు కైవసం చేసుకుంటున్న బౌలర్లు**

**మూడు కేటగిరీలలో ఛాంపియన్స్ గా ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్లు**

**జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆడాలన్నదే సిడిసిఏ లక్ష్యం**

**సిడిసిఏ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)**



తిరుపతి, జులై 13 మనం న్యూస్ : చిన్న వయసు నుంచి క్రికెట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులకు మంచి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో సిపిఎల్ వన్ తరహాలోనే ఆగస్టు నెలలో జూనియర్ సిపిఎల్ -1 నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ విజయ్ కుమార్(క్రికెట్ విజయ్)తెలిపారు. ఆదివారం ఓ ప్రముఖ హోటల్లో జూనియర్స్ సిపిఎల్ -1 నిర్వహణపై ఫ్రాంచైజ్ ఓనర్స్, క్రీడాకారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్ విజయ్ మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ క్రీడాకారులు ఏపీఎల్, ఐపిఎల్ లో రాణించాలనే దృఢ సంకల్పంతో సిపిఎల్ వన్ నిర్వహించడం జరిగిందన్నారు. అనుకున్న విధంగానే ఎన్నడూ లేనివిధంగా మొట్టమొదటిసారిగా ఏపీఎల్ బెట్టింగ్ లో జిల్లా క్రీడాకారులు 63 మంది ఉండడం నిజంగా ఆనందంగా ఉందన్నారు. ఏపీఎల్ లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి తప్పకుండా 2026 ఐపిఎల్ లో స్థానం దక్కించుకుని రాణిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సిపిఎల్ వన్ లో రాణించిన పలువురు బ్యాట్స్ మెన్ లు ఇంటర్ డిస్టిక్ మ్యాచులలో డబుల్ సెంచరీలు, సెంచరీలలో రాణిస్తున్నారని అదేవిధంగా బౌలింగ్ లో ఒక్కొక్కరు 5 వికెట్లు తీయడం నిజంగా గొప్ప విషయం అన్నారు. అంతేకాక ఇప్పటికే అండర్ 15 ఉమెన్స్ జట్టు, అండర్ 23 మెన్స్, సీనియర్ జట్లు ఇంటర్ డిస్టిక్ మ్యాచ్ లలో ఛాంపియన్స్ గా నిలిచారన్నారు. అదేవిధంగా అండర్ 19, అండర్ 16 జట్లు అద్భుతంగా రాణిస్తున్నాయనితెలిపారు. అండర్ 16 జట్టులో మొహమ్మద్ సారిక్ అక్తర్ 202 పరుగులతో నాట్ అవుట్ గా కొనసాగడం, బౌలింగ్ లో ధేజేష్ 5 వికెట్లు, దినేష్ 3 వికెట్స్ తో రానిస్తూన్నారు. ఇప్పటి వరకు జరిగిన అన్ని కేటగిరీలలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ఛాంపియన్స్ గా నిలవడం ఆనందంగా ఉందన్నారు. జిల్లా నుంచి ఎక్కువ మంది క్రికెట్ క్రీడాకారులు పెద్ద క్రికెట్ ఆడాలనే ఉద్దేశంతో సిడిసిఏ ద్వారా ఎక్కువ మ్యాచులు నిర్వహించడమే కాక, క్రీడాకారులకు కావాల్సిన భోజన, వసతి సదుపాయాలను కూడా ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. జిల్లా అసోసియేషన్ వచ్చిన సంవత్సర కాలంలోనే నాణ్యమైన క్రికెట్ అందుబాటులోకి తెచ్చాము. అన్ని కేటగిరీలో జిల్లా క్రీడాకారులు రాణిస్తుండటమే అందుకు నిదర్శనమని క్రికెట్ విజయ్ పేర్కొన్నారు. ముందు ముందు మరిన్ని సదుపాయాలు కల్పించి క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తామని ఆయన తెలిపారు.

**ఆగస్టులో జూనియర్స్ సిపిఎల్ వన్ ప్రారంభం**

మొన్నటికి మొన్న 17 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ క్రీడాకారులకు సిపిఎల్ వన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, అదే తరహాలో 12 సంవత్సరాల పైన 16 సంవత్సరాల లోపు వయసుగల క్రికెట్ క్రీడాకారులకు జూనియర్ సిపిఎల్- 1 ఆగస్టులో నిర్వహించనున్నామన్నారు. ఇందులో మొత్తం 6 టీములకు ఫ్రాంచైజీస్ ద్వారా బిడ్డింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే అండర్ 14,అండర్ 16 ప్రాబబుల్ మ్యాచులు నిర్వహించడం జరిగింది అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఎంపిక అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అంతేకాక జూనియర్ సిపిఎల్ వన్ లో ప్రతి టీంలో ఇద్దరు ఉమెన్స్ క్రీడాకారులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులతో ఐపీఎల్ తరహాలో మ్యాచులు నిర్వహిస్తామన్నారు. 20- 20 ఫార్మేట్ లో జరగనున్న ఈ మ్యాచ్లను దాదాపు 6 కెమెరాలతో ప్రత్యక్ష ప్రసారం ఇవ్వనున్నట్లు తెలిపారు. తద్వారా క్రీడాకారుల ప్రతిభ అందరికీ తెలుస్తుందని, మరింతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను క్రికెట్ ఆడేందుకు ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని తెలియజేశారు. సిపిఎల్ వన్ ఎంత గొప్పగా సక్సెస్ అయిందో అంతకుమించి జూనియర్ సిపిఎల్ వన్ సక్సెస్ అవుతుందని క్రికెట్ విజయ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసిఏ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు కోలా హరిప్రసాద్, దివాకర్, రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, గాలి వేణుగోపాల్ నాయుడు, శివప్రసాద్, రమణ, ప్రకాష్, ఫ్రాంచైజ్ ఓనర్స్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు

**మాజీ మంత్రి పెద్దిరెడ్డి**





చౌడేపల్లి జూలై 13 మనం న్యూస్.:ఎన్నికల ముందు మోసపూరిత హామీలు ఇచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను మోసం చేశారని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు ఆదివారం స్థానిక బైసాని కళ్యాణ మండపంలో వైసిపి మండల అధ్యక్షుడు నాగభూషణ రెడ్డి అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూచంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ మాత్రమే కాకుండా 143 హామీలు ఇచ్చారన్నారు ప్రతి ఇంటికి ఇంత ఇస్తాం అంత ఇస్తాం అని టిడిపి ప్రచారం చేసిందన్నారువాటితో పాటుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు పెట్టీ బాండ్లు ఇచ్చారన్నారు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్ళాలన్నారు ప్రతి ఇంటికి వీరి మోసాలు తెలియాలన్నారుకూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదన్నారు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారన్నారు కరోనా సమయంలో ఎక్కడా వైఎస్ జగన్ వెనకడుగు వేయలేదన్నారుకానీ కూటమి ప్రభుత్వం ఏడాదిలోపు చెడ్డ పేరు తెచ్చుకుందన్నారు మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది అని విమర్శించారు గతంలో రామారావును వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు మద్యపాన నిషేధాన్ని ఎత్తేసారన్నారు కరెంట్ ఛార్జీలు పెంచమని రామారావు హామీ ఇస్తే ఆ మాటను తుంగలో తొక్కి 5 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారన్నారు 2014 లో అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారుటఇప్పుడు ఇచ్చిన హామీలు పక్కన పెడుతున్నారన్నారు తల్లికి వందనం కు 13 వేల కోట్లు అవసరమైతే కేవలం 8 వేల కోట్లు మాత్రమే నిధులు కేటాయించారనీ అన్నారు ఇక ఉచిత బస్సు అని చెప్పి అది స్థానికంగా మాత్రమే అని మెలికలు పెట్టారనీ అది ఇంకా అమలు కాలేదన్నారు

ఇవన్నీ వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రజలకు గ్రామ గ్రామానా వివరించాలని పిలుపునిచ్చారు

దేశం లో ఎక్కడ లేని విధంగా లక్ష ఎకరాల్లో రాజధాని నిర్మాణం అంటున్నానీ కేవలం దోచుకునే ధోరణి తో చంద్రబాబు పాలన సాగుతుందని ఆరోపించారు రాష్ట్రం లో ఎక్కడా గ్రామాలు అభివృద్ధి చెందే పరిస్థితి లేదనీ, కనీసం సంక్షేమ పథకాలు ప్రజలకు అందడం లేదన్నారు

వైకాపాను గ్రామీణ ప్రాంతాల నుంచి బలోపేతం చేసి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తీసుకెళ్లి ప్రభుత్వ పోకడలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప మాజీ జెడ్పి ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి కృష్ణమూర్తి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనీషా రెడ్డి నాయకుడు శ్రీనాథ్ రెడ్డి పోకల అశోక్ కుమార్ వైకాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ అంజిబాబు బోయకొండ మాజీ చైర్మన్ మిద్దిన్టి శంకర్ నారాయణ చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గం యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ బాబు వైకాపా విద్యార్థి విభాగ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ మండల ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్ సుధాకర్ రెడ్డి వైకాపా నాయకులు హరీష్ రాయల్ శ్రీరాం భరత్ వరుణ్ పవన్ రాయల్ మండలంలోని వైకాపా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సోమలలో బాబు షూరీటి మోసం గ్యారంటీ






సోమల జూలై13 మనం న్యూస్: పుంగనూరు నియోజవర్గం లోని వివిధ మండలాల్లో శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరీటి మోసం గ్యారంటీ కార్యక్రమం చేపట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సొమల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ మాత్రమే కాకుండా 143 హామీలు ఇచ్చారు.ప్రతి ఇంటికి ఇంత ఇస్తాం అంత ఇస్తాం అని టిడిపి ప్రచారం చేసింది. వాటితో పాటుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ సంతకాలు పెట్టీ బాండ్లు ఇచ్చారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చేసిన మోసాలు ప్రతి గ్రామానికి తీసుకుని వెళ్ళాలి. ప్రతి ఇంటికి వీరి మోసాలు తెలియాలి. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే పరిస్థితి లేదు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారు.కరోనా సమయంలో కూడా ఎక్కడా శ్రీ వైఎస్ జగన్ వెనకడుగు వేయలేదు. కానీ కూటమి ప్రభుత్వం ఏడాదిలోపు చెడ్డ పేరు తెచ్చుకుంది. మోసపూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది. గతంలో రామారావును వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబు మద్యపాన నిషేధాన్ని ఎత్తేసారు. కరెంట్ ఛార్జీలు పెంచమని రామారావు హామీ ఇస్తే... ఆ మాటను కూడా తుంగలో తొక్కి 5 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. 2014 లో కూడా అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు మళ్ళీ ఇచ్చిన హామీలు పక్కన పెడుతున్నారు. తల్లికి వందనం కు 13 వేల కోట్లు అవసరమైతే కేవలం 8 వేల కోట్లు మాత్రమే నిధులు కేటాయించారు. ఇక ఉచిత బస్సు అని చెప్పి అది స్థానికంగా మాత్రమే అని మెలికలు పెట్టారు... అది కూడా ఇంకా అమలు కాలేదు. ఇవన్నీ కూడా ప్రజలకు గ్రామ గ్రామానా వివరించాలి. దేశం లో ఎక్కడ లేని విధంగా లక్ష ఎకరాల్లో రాజధాని నిర్మాణం అంటున్నారు. కేవలం దోచుకునే ధోరణి తో చంద్రబాబు పాలన సాగుతుంది. రాష్ట్రం లో ఎక్కడా గ్రామాలు అభివృద్ధి చెందే పరిస్థితి లేదు, కనీసం సంక్షేమ పథకాలు కూడా ప్రజలకు అందడం లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ అండ్ రెడ్డప్ప జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి టిటిడి పాలకమండలి మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్ ఎన్ శ్రీనాథ్ రెడ్డి ఇన్ అనూష రెడ్డి ఎంపీపీ ఈశ్వరయ్య మండల పార్టీ అధ్యక్షులు గంగాధర్ నాయుడు తదితరులు ప్రసంగించారు.

# ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా

**ఏపీపిటిడి ఈయు గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి స్పష్టం**




మదనపల్లె, జులై 13,మనం న్యూస్ : ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఏపీపిటిడి మదనపల్లి ఆర్టీసీ -1,2 డిపోల ఈయు గౌరవాధ్యక్షుడు నాగూర్ వలి (షో ఆప్ శీనా) పేర్కొన్నారు.ఆదివారం ఎస్బిఐ కాలనీ ఎక్స్టెన్షన్ నందు గల ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు యూనియన్ నాయకులతో కలిసి కృతజ్ఞత సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన ఎంతో సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏపీపీటీడీ ఎంప్లాయిస్ యూనియన్ 74వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా మదనపల్లి వన్,టు డిపో గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు.యూనియన్ రాష్ట్ర అధినాయకత్వం సూచనలు రాష్ట్ర రోడ్డు,రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆశీస్సులతో బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉందన్నారు.ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి,వారి న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.అదేవిధంగా తన ప్రమాణస్వీకారానికి విచ్చేసి జయప్రదం చేసిన ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పలిశెట్టి దామోదర్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నరసయ్య,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి.కుమార్లకు తెలియజేస్తున్నానన్నారు.అంతేకాకుండా స్థానికంగా ఈ కార్యక్రమానికి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేసిన ఎంప్లాయిస్ యూనియన్ రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాదిక్ అలీ వన్ డిపో అధ్యక్షుడు జి.మధుసూదన్,కార్యదర్శి ఈశ్వరప్ప,టూడిపో అధ్యక్షుడు పి.శ్రీనివాసులు,కార్యదర్శి ఎస్.కె.హుస్సేన్,గ్యారేజ్ సెక్రటరీలు రాజశేఖర్,ఎస్.హెచ్ హుస్సేన్,ఎన్.కుమార్,బీసీఎస్ నాయక్,సురేష్ మరియు పెద్ద ఎత్తున హాజరైన టిడిపి,జనసేన,బిజెపి నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.మదనపల్లి వన్,టూ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నాయకుల సహాయ,సహకారాలతో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్విరామ కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.తనపై కూటమి నాయకులు,ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చూపిన ఆప్యాయతను జీవితాంతం గుర్తుపెట్టుకుంటానని,మీ అభిమానం మున్ముందు తనపై ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

## రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించిన...తహసిల్దార్ లోకనాథ పిల్లై..



ఎస్ఆర్ పురం జూలై 13 మనం న్యూస్.. మండలంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట గోవిందరెడ్డి కాంప్లెక్స్ లో పృధ్వి మిత్ర రైతు ఉత్పత్తిదారుల సంస్థ, రసాయన రహిత వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని ఆదివారం ఎస్ఆర్ పురం తహసిల్దార్ లోకనాథ పిల్లై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రకృతి వ్యవసాయం పైనే ఎక్కువ ఆధార పడవలసి వస్తుంది. క్రిమిసంహారక మందులను రైతులు ఎక్కువ మోతాదులో పంటలపై పిచికారి చేయడంతో ఆరోగ్యం పైన చెడు ప్రభావం చూపిస్తుంది. దీంతో ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తుతాయి. అందుకనే ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయం లో గో ఆధారిత పంటలనే తీసుకుంటే ఆరోగ్యం బాగా ఉంటుందని తెలియజేశారు. ఈ కేంద్రాన్ని చూస్తే పాత రోజులు గుర్తుకొస్తాయని ఆయన గుర్తు చేసుకున్నారు. ఈ కేంద్రంలో న%ా

## చారాలలో ట్రాన్స్ఫార్మర్ దొంగలు



చౌడేపల్లి జూలై 13 మనం న్యూస్: మండలంలోని పంచాయతీ కేంద్రం చారాలలో ట్రాన్స్ఫార్మర్ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు సచివాలయం వెనుక భాగంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ టవర్కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ను గుర్తు తెలియని వ్యక్తులు కిందకు దింపి అందులోని ముఖ్యమైన కాపరువైపును దొంగలించుకుని వెళ్లినట్లు నిర్వాహకులు తెలిపారు ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు

## గడ్డి మందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



చౌడేపల్లి జూలై 13 మనం న్యూస్: గడ్డి ముందు సేవించిన వ్యక్తి చికిత్స పొందుతున్న సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది ఎస్ఐ నాగేశ్వరావు కథల మేరకు చౌడేపల్లి పరిధిలోని చిన్న ఎల్లకుంటకు చెందిన గుర్రప్ప 55 వ్యవసాయ కూలీల జీవిస్తున్నాడు తాగుడుకు బానిసైనా అతన్ని భార్య మందలించడంతో మనస్థాపానికి గురైన గుర్రప్ప గత వారం రోజుల క్రితం పొలం వద్దగల గడ్డి మందును తాగాడు అపస్మారక పరిస్థితిలో ఉన్న అతన్ని కుటుంబ సభ్యులు మదనపల్లి అటు తిరుపతి రుయాకు తరలించారు అక్కడ చికిత్స పొందుతున్న గుర్రప్ప మృతి చెందాడు ఈ మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని తిరుపతిలోనే పోస్టుమార్టంకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు

## అండర్ 23 ఛాంపియన్స్ జట్టుకు అభినందనలు



తిరుపతి,జులై 13 మనం న్యూస్ : కడప వేదికగా జరిగిన ఇంటర్ డిస్టిక్ అండర్ 23 వన్డే మ్యాచ్ లలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జట్టు ఛాంపియన్స్ గా నిలిచింది. ఈ మేరకు సోమవారం ఓ ప్రముఖ హెూటల్లో ఛాంపియన్స్ గా నిలిచిన జట్టును చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్(సిడిసిఏ) ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విజయకుమార్ (క్రికెట్ విజయ్) మాట్లాడుతూ జిల్లా అసోసియేషన్ వచ్చిన సంవత్సరంలోనే క్రికెట్ క్రీడాకారులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందులో భాగంగా నాణ్యమైన క్రికెట్ అందించాలనే ఉద్దేశంతో అండర్ 12 అండర్ 14,అండర్ 16,అండర్ 19,అండర్ 23,సీనియర్ జట్లకు ఎక్కువ మ్యాచులు నిర్వహిస్తున్నడం వలన క్రీడాకారులు మరింత ఉన్నత క్రికెట్ ఆడగలుగుతున్నారని సూచించారు. ఎక్కువ ప్రాక్టీస్ మ్యాచులు ఆడడం వలన అన్ని కేటగిరీలలో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ ఛాంపియన్స్ గా నిలుస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు అండర్ 15 ఉమెన్స్, సీనియర్స్ ఛాంపియన్స్ గా నిలువగా, మొన్న కడప వేదికగా జరిగిన ఇంత డిస్టిక్ వన్డే మ్యాచ్లో కూడా అండర్ 23 జట్టు ఘన విజయం సాధించడం ఆనందంగా ఉందన్నారు. ఈ మేరకు నేడు ఛాంపియన్స్ జట్టును సన్మానించడం జరిగిందని, జిల్లా క్రికెట్ క్రీడాకారులకు సిడిసిఏ ఎప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసిఏ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, జాయింట్ సెక్రెటరీ సతీష్ యాదవ్, సభ్యులు కోలా హరిప్రసాద్, దివాకర్, రవి, మార్కండేయులు, సత్య శ్రీనివాస్, గాలి వేణుగోపాల్ నాయుడు, శివప్రసాద్, రమణ, ప్రకాష్, కోచ్ లు సునీల్,చిన్నబాబు,అనిత, సీనియర్ రంజీ ప్లేయర్ రాకేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు.



శ్రీకాళహస్తి, జులై 13,మనం న్యూస్. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ సూచనలతో క్లస్టర్ ఇంచార్జ్ పేట. బాలాజీ రెడ్డి యూనిట్ ఇంచార్జ్ ఎం. సుబ్బయ్య లు ఆదివారం పట్టణం లోని 96వబూత్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. వార్డు అధ్యక్షులు సి. రాము గ ఆంధ్రప్రదేశ్ అగ్ని కుల క్షత్రియ స్టేట్ డైరెక్టర్ మిన్నల. రవి 96వ బూత్ బిఎల్ఏ భాషా ఆధ్వర్యంలో సుపరి పరిపాలన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాణిపాకం శంకరయ్య కాణిపాకం లీలా కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద నిరాహార దీక్ష

### ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగి పోగు నారాయణ, మెహబూబాషా



కాసినాయన మండలం మూలపల్లి గ్రామ కాపరుస్తుంటే మహబూబ్ బాషా పొలం సర్వేనెంబర్ 25 లో 11:40 సెంట్లు పైకి ఒకటి 85 సెంట్లు, సర్వే నెంబర్లు 40,41లో 4. 20 పైకి 3.69 సెంట్లు, సర్వేనెంబర్ 44లో 4.00 ఎకరాలు భూమి సర్వే కొలతలు వేసి మండల అధికారులు అప్పగించలేదని దీనికి సంబంధించిన విషయంపై 14వ తేదీన కడప కలెక్టరేట్ ఆఫీస్ వద్ద ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగుపోగి నారాయణ, మహబూబ్ బాషా వారి కుటుంబ సభ్యులు, ప్రజా సంఘాలు కలిసి నిరాహార దీక్ష ను నిర్వహిస్తామని తెలిపారు.ఆదివారం ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఆ భూమికి సంబంధించిన కొంతమంది దౌర్జన్యంగా నారాయణ, మహబూబ్ బాషా లకు ప్రాణహాని ఉందని లెటర్ ఇచ్చి పోలీస్ లు తీసుకో కుండా నాగుపోగి నారాయణ దళితుడని నానారకాలుగా దుర్భాషలాడి చాలా ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఎమ్మార్వో చెప్పిన ఖాతాలు చేయకుండా పోలీస్ స్టేషన్లో పెట్టి చాలా ఇబ్బందులకు గురి చేశారన్నారు. కావున కలెక్టర్ ఎస్పీ దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ప్రజా సంఘాలు కలిసి నిరాహార దీక్ష చేస్తామన్నారు.



## జనరల్ బాడీ మీటింగ్

కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్ఆర్ కడప అన్నమయ్య జిల్లాల ఎక్స్ సర్వీస్ మెన్ జనరల్ బాడీ మీటింగ్ ఆదివారం జరిగిందని జిల్లా అధ్యక్షులు దాసరి రమణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు, కోర్టు విషయాల సొంత విషయాల గురించి ఇలాంటి సమస్యలు ఎవరికైనా ఉంటే వాటిని పరిష్కరిస్తామన్నారు. ఈ అసోసియేషన్లో కొత్తవారికి కూడా అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీఖాన్, గుర్రప్ప, ట్రెజరర్ కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, డిబి. గంగన్న, సుబేదార్, నాగరాజు, సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విభిన్న పాత్రల ' కోట'

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



విభిన్న పాత్రలకు శిఖర సమాన స్థాయిలో ' కోట ' లాగా సినీ చరిత్రలో కోటా శ్రీనివాసరావు నిలిచిపోయారని ఆదివారం ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ సంతాపం తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమలో విభిన్నమైన పాత్రలు పోషించిన ఘనత సొంతం చేసుకున్నారని కొనియాడారు. నవ్వులు చిందించే కమెడియన్ గా, దడ పుట్టించే విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఎన్నో పాత్రలు చేసి ప్రేక్షకులను మెప్పించారని గుర్తు చేశారు. తెలుగు చిత్ర పరిశ్ర కోట లాంటి గొప్ప నటుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నటుడు తెలుగు చిత్ర పరిశ్రమకు లభిస్తారా అనే స్థాయిలో శ్రీనివాసరావు కీర్తి ప్రతిష్టలు సొంతం చేసుకున్న రన్నారు. కోటా శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి



బ్యూరో: కృష్ణా జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఉప్పల హారికపై జరిగిన దాడిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్టీఐ విభాగ అధ్యక్షులు పోనమాల నాగరాజు తీవ్రంగా ఖండించారు. ఈ దాడి రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని, మహిళా నాయకురాలిపై జరిగిన ఈ దుర్మార్గపు చర్య రాజకీయ హింసను ప్రోత్సహించే కూటమి ప్రభుత్వ వైఖరిని బట్టబయలు చేస్తుందని ఆయన అన్నారు. "కృష్ణా జిల్లా జడ్పీ చైర్పర్సన్పై జరిగిన ఈ దాడి అత్యంత దారుణమైనది. పోలీసుల సమక్షంలోనే ఇటువంటి ఘటనలు జరగడం రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కుప్పకూలినట్లు చూపిస్తుంది. ఈ దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము," అని పోనమాల నాగరాజు పేర్కొన్నారు. ఈ ఘటన రాష్ట్రంలో మహిళల భద్రతపై తీవ్ర ఆందోళన లేవనెత్తుతోందని, కూటమి ప్రభుత్వం ఈ దాడిని ప్రోత్సహించేలా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. ఈ దాడిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

## నాగరాజు మృతి.. దేవ భక్తుని చక్రవర్తి నివాళి



విజయవాడ జులై 13 వుదయం న్యూస్ బ్యూరో: కానూరం గ్రామానికి చెందిన అంగిరేకుల నాగరాజు అనారోగ్య కారణాల వలన ఆదివారం ఉదయం మృతి చెందడం జరిగింది. పెనమలూరు నియోజకవర్గ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి నాగరాజు పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు,అకాల మరణానికి తన ప్రగాఢ సంతాపన్ని తెలియజేసి, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థించి, వారి కుటుంబసభ్యుల్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు.



## జనార్దన్ చౌదరికి ఘన సన్మానం

రామచంద్రాపురం మండల సింగల్ విండో చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన చేకూరి జనార్దన్ చౌదరికి ఆదివారం ఘన సన్మానం కార్యక్రమాన్ని 1982 – 1983 పదో తరగతి స్నేహితులు నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో జనార్దన్ చౌదరితో పాటు మండలంలోని కట్టకింద వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి సింగిల్ విండో చైర్మని గజ పూలమాలవేసి, దుస్సాలవులతో సన్మానించి జ్ఞాపకలను అందించి అభినందించారు. అలాగే తమ తో పాటు చదువుకున్న జనార్దన్ చౌదరి విద్యార్థి దశనుంచే సేవాగుణం ఉన్నవారన్నారు. అతను చేసిన సేవా కార్యక్రమాల్లో మంచి గుర్తింపు వచ్చి రాజకీయ రంగంలో అంచలంచెలుగా ఎదుగుతూ మండల సింగర్ విండో చైర్మన్ గా నియమితులు కావడం గర్వంగా ఉందన్నారు. తమ మిత్రుడు ఇంకా ఉన్నత పదవులను నిర్వహించాలని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 1982 – 1983 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల స్నేహితులు

## శాసనమండలి ఉపాధ్యక్షులును కలిసిన యల్లటూరు శ్రీనివాస రాజు



రాజంపేట జులై 13 మనం న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాయచోటిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీమతి మయాన జకియా ఖానమ్ గారిని వారి ఆహ్వానం మేరకు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జనసేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఈ కార్యక్రమంలో తెలంగాణా బిజెపి సీనియర్ నాయకులు ఎమ్.శ్రీనివాస రెడ్డి షబ్బీర్ అహ్మద్ రాయచోటి మల్లారెడ్డి నిర్మల్ కుమార్ పత్తి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కరమల వారి నిఖా వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు గారు



రాయచోటి జులై 13 మనం న్యూస్: రాయచోటి పట్టణం %ాణ=% ఫంక్షన్ హాల్లో ఆదివారం రోజు జరిగిన రాయచోటి పట్టణం ట్రంకురోడ్డు వాస్తవ్యులు జనాబ్ షేక్ కరమల బషీరుల్లా కుమారుడు షేక్ కరమల న్యామతుల్లా వెడ్స్ షేక్ తస్లీం నిఖా వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని వివాహ శు భాకాంక్షలు తెలియజేశారు


## అధికారులకు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాదర్బార్ కార్యక్రమంతో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం చేస్తున్న మంత్రి మండిపల్లి



రాయచోటి జులై 13 మనం న్యూస్: ఆదివారం రోజు ఉదయం రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారుఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు నేతలు మరియు ప్రజలు మంత్రికి పుష్పగుచ్ఛంతో సత్కరించి సన్మానించారు..

## కందారపు కుటుంబాన్ని పరామర్శ

### డాక్టర్ సుద్దాల అశోక్ తేజ



తిరుపతి జూలై 13 మనం న్యూస్ : కందారపు మురళి కుటుంబానికి సుద్దాల అశోక్ తేజ పరామర్శ తల్లిని కోల్పోయి విషాదంలో మునిగి ఉన్న కందారపు మురళి కుటుంబాన్ని ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ ఆదివారం నాటి సాయంత్రం పరామర్శించారు. స్థానిక యశోదా నగర్ లోని కందారపు మురళి సోదరుడు కందారపు మోహన్ ఇంట్లో సుద్దాల అశోక్ తేజ కందారపు రాజమ్మ కుమారులను, కుమార్తెలు రమాదేవి, విజయలక్ష్మి, కోడళ్ళు అవనిగడ్డ పద్మజ, సుజాత అల్లుళ్ళు మల్లికార్జున రావు, ఓం ప్రకాష్ తదితరులను పరామర్శించారు. తల్లి మరణానంతరం రాజమ్మ కళ్ళు దానం చేయడం పట్ల ఆయన కుటుంబ సభ్యులను అభినందించారు. కందారపు రాజమ్మ నిండు జీవితాన్ని పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించారని, సమాజానికి హితం చేసే బిడ్డలను కన్నారని, అమ్మ గురించి ఓ కవితను వినిపించారు. డాక్టర్ సుద్దాల అశోక్ తేజ వెంట ఆయన శ్రీమతి సుద్దాల నిర్మల, ధర్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ప్రముఖ రంగస్థల కళాకారులు ధర్మయ్య, వేమన విజ్ఞాన కేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున తదితరులు ఉన్నారు.

# పెండింగ్లో ఉన్న సబ్సిడీ రుణాలను వెంటనే మంజూరు చేయాలి

### ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్



రాష్ట్రవ్యాప్తంగా 2019 నుండి ఎస్సీ ఎస్టీ పారిశ్రామికవేత్తలకు సబ్సిడీ రుణాలు అందక దేవుడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ పరిశ్రమకవేత్తలను ఆదుకోవాలని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయవర్ధన్ డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని కోరుతూ ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జయవర్ధన్ మాట్లాడుతూ 2019 నుండి అనేకమంది ఎస్సీ ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ఉత్సాహంగా ముందుకు వచ్చి అనేక రంగాలలో వ్యాపారాలు కొనసాగిస్తూ సబ్సిడీ వస్తుందని ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ ఎన్ని ప్రభుత్వాలు మారినా కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు దాదాపు 1000 కోట్ల రూపాయలు ఎం ఎస్ ఎం ఈ లబ్ధిదారులకు సబ్సిడీ రుణాలు మంజూరు కావాలని, సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని వారు వాపోయారు. వడ్డీలకు డబ్బులు తెచ్చి పెట్టుబడి పెట్టి పారిశ్రామికవేత్తలుగా ఎదుగుదమనుకున్నా వారికి చివరికి ఆత్మహత్యలు చేసుకోవడమే తప్ప ఇంకోటి కనిపించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి అధికారం మీకు వచ్చాక ఎస్సీ ఎస్టీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చి, పెండింగ్లో ఉన్న రుణాలను మంజూరు చేస్తామని చెప్పి, ఇప్పుడు ఎవరు పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ సబ్సిడీ రుణాలను విడుదల చేసి పారిశ్రామికవేత్తలను ఆదుకోవాలని లేకుంటే ఆందోళనకు శ్రీకారం చెబుతామని వారికి సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.